మెరుగైన ఫలితాలు సాధించాలి

• కలెక్టర్ కోయ శ్రీహర్ష


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష


నృత్యం చేస్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్‌రూరల్: విద్యార్థులు పది, ఇంటర్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. భూపతిపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. సదుపాయాలపై ఆరా తీశారు. ప్రతీ విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతకు ముందు టాయిలెట్లను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి పల్లెపాటి, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేశ్, ప్రాజెక్ట్ మేనేజర్ మెర్సి మేరి, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ మహేశ్‌కుమార్, జెండర్ అండ్ ఈక్విటీ కో ఆర్డినేటర్ కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

పోచమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం


అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు వెళ్తున్న పద్మశాలీ నాయకులు

జూలపల్లి: మండల కేంద్రంలో పోచమ్మతల్లి కొలుపులో భాగంగా శనివారం గ్రామ కుల పెద్దల వద్ద పంబాల పూజారులు జోగెత్తారు. పద్మశాలీలు శోభాయాత్రగా పట్టువస్త్రాలు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మహేశ్, పద్మశాలీ సంఘం నాయకులు మేరుగు రమేశ్, మేరుగు కనుకయ్య, సంబారి ఆంజనేయులు, పంబాల పూజారులు శ్రీనివాస్, శ్రీహరి ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: బీజేపీ, యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవాపక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే రక్తదానం చేస్తున్నట్లు రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు, క్యాతం వెంకటరమణ పేర్కొన్నారు. నాయకులు సంపత్‌రావు, తిరుపతి, కారంగుల శ్రీనివాస్, రమణారావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, ముంజ రాజేంద్రప్రసాద్, వేల్పుల రమేశ్, హరీశ్, వినయ్, సతీశ్, హరీశ్, అంజి ఉన్నారు.

హిందువుల్లో ఐక్యత పెరగాలి


మాట్లాడుతున్న కొండపాక శ్రీనివాసచారి

సుల్తానాబాద్: హిందువుల్లో ఐక్యత పెరగాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా పురోహిత సంఘం అధ్యక్షుడు కొండపాక శ్రీనివాస చారి అన్నారు. మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఒకరోజు దీక్షను స్థానిక నాయకులు తుమ్మ రాజ్‌కుమార్ చేపట్టారు. ఈ సందర్భంగా పురోహితులు శ్రీనివాసచారి, శ్రవణ్ శర్మ, రమేశ్‌శర్మ, శంకర శర్మ మాట్లాడారు. హిందూ ఆలయాలపై ప్రభుత్వాల పెత్తనం ఉండొద్దని, హిందూ సనాతన ధర్మ రక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అల్లం భాగ్యలక్ష్మి, సత్యనారాయణ డైరెక్టర్ ముత్యాల రాధ, రవీందర్, హిందూ సంఘాల నాయకులు కూకట్ల నాగరాజు, గోశాల అధ్యక్షుడు బండారి సూర్య, గుండ రవీందర్, గాలిపల్లి కుమార్, రాచూరి ప్రవీణ్, ఎనగందుల సతీశ్, సందీప్, శివరాత్రి ప్రసాద్, గోలి శ్రీనివాస్, ఆగండ్ల శంకర్, శెట్టి శ్రీనివాస్, జనార్దన్, ఆరెపల్లి సర్వేశ్, సిరిపురం రమేశ్, ఆడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలీసుల నిర్బంధ తనిఖీ


మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్ కుమార్

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌పరిధిలోని రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురికాలనీలో శనివారం రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై కె.సతీశ్ ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ కాలనీలో అపరిచితులు సంచరించినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కాలనీవాసులు ముందుకు రావాలని సూచించారు. రామగుండం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లిరూరల్: సర్దుబాటుకు ముందే బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించి కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందించారు. ప్రైమరీ స్కూళ్లలో తరగతికో ఉపాధ్యాయుడు ఉండాలని, ప్రతీ పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని డిమాండ్ చేశారు. 2021లో ఏకపక్షంగా జారీ చేసిన జీవో 25 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు లక్ష్మణ్, పర్శరాములు, రాంకిషన్‌రావు, సంతోష్‌రెడ్డి, కనకయ్య, రాజనర్సు, కొమురయ్య, రమేశ్, రాజయ్య, భాస్కర్ ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చూపుదాం


నాయకులను సత్కరిస్తున్న అర్జున్‌రావు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజాదరణ కోల్పోయాయని, ప్రజలంతా ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపే చూస్తున్నారని స్థానిక ఎన్నికల్లో సత్తా చూపేందుకు నాయకులంతా సమాయత్తం కావాలని బీజేపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్‌రావు అన్నారు. పెద్దపల్లిలో శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బూతుల వారీగా కనీసం 200 సభ్యత్వాలు నమోదు చేయాలనే లక్ష్యాలను అధిగమించిన శివంగారి సతీశ్, బెజ్జంకి దిలీప్‌కుమార్‌ను సత్కరించారు. నాయకులు పర్శ సమ్మయ్య, పల్లె సదానందం, రవీందర్, రమేశ్, క్రాంతి, కరుణాకర్, చక్రధర్‌రెడ్డి, నర్సింగ్, రవి, ఫహీం, రాజవీరు, మనోహర్ ఉన్నారు.

డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలో శనివారం బీజేపీ ప్రతినిధులు పలు పోలింగ్ బూత్‌ల పరిధిలో సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టారు. పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేశ్, మంద శ్రీనివాస్, మాతంగి రేణుక, కొమ్మ శ్రీనివాస్, మామిడి సంపత్, అడ్డూరి రాజేశ్, కుమ్మరి మల్లేశ్ ఉన్నారు.

విద్యుత్ ఉత్పత్తిలో ఎన్టీపీసీ రామగుండం అగ్రగామి


ఎన్టీపీసీ ఈడీని అభినందిస్తున్న బాబర్

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం విద్యుత్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచి జాతీయ అవార్డులను సొంతం చేసుకోవడం గర్వకారణమని ఎన్టీపీసీ ఎన్సీసీ సభ్యుడు, ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అన్నారు. ప్రాజెక్టులోని ఈడీ కార్యాలయంలో శనివారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు కార్యాలయంలో ఇటీవల సంస్థకు ఎనర్జీ కన్జర్వేషన్ ఇండస్ట్రీస్, ఎనర్జీ కంపెనీ అవార్డు–పవర్, ఎనర్జీ కంపెనీ అవార్డు–రెనోవబుల్ విభాగాల్లో మూడు అవార్డులు రావడంపై ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్(ఐఎన్టీయూసీ), ఉద్యోగ గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ ఆరెపల్లి రాజేశ్వర్, నాయుడు వేముగంటి యుగంధర్‌రావు, వెంకటరెడ్డి, శ్రీనివాస్, రాములు, శ్రీకాంత్, మల్లేశ్, శంకర్, రాజేశం, శంకర్ పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి సత్కారం


సత్కరిస్తున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్: పారిశుధ్యం మెరుగుపరచి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, కమిషనర్ వెంకటేశ్ శనివారం సత్కరించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్మికుల ఆరోగ్యరక్షణ కోసం వైద్యపరీక్షలు చేయిస్తున్నామని, సామగ్రి అందిస్తున్నామని పేర్కొన్నారు. ఏఈ సతీశ్, టీపీఎస్ వినయ్ రామ్మోహన్‌రెడ్డి, రమాకాంత్, రాజు ఉన్నారు.

బదిలీ ఏజీఎంకు సన్మానం


సన్మానిస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థలో మెయింటినెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏజీఎం ప్రశాంత్ భావిష్కర్ గుజరాత్‌లోని ఎన్టీపీసీ సంస్థకు బదిలీపై వెళ్తున్న క్రమంలో శనివారం సన్మానించారు. తెలంగాణ ప్రాజెక్టు స్టేజీ–1 మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ప్రధాన కార్యాలయంలో ఆయనను సన్మానించారు. ప్రాజెక్టు ఉన్నతాధికారులు లలిత్ గ్రోవర్, బాబు సింగ్, బాదావత్ శ్రీనివాస్, కాంట్రాక్టర్లు ఏబీసీ రెడ్డి, వి.వెంకటేశ్వరరావు, తెలంగాణ ఎన్టీపీసీ ఎం.హెచ్.పి సూపర్‌వైజర్లు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

దసరా అడ్వాన్స్ ఇప్పించండి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా అడ్వాన్స్ కింద రూ.10వేలు ఇప్పించాలని జిల్లా అదనపు కలెక్టర్, బల్దియా ఎఫ్ఏసీ కమిషనర్ అరుణశ్రీకి, నగర మేయర్ బంగి అనిల్‌కుమార్‌కు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, కార్మికులు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నడిపెల్లి మురళీధర్‌రావు మాట్లాడారు. రూ.10వేలు దసరా అడ్వాన్స్‌గా ఇప్పించాలని కోరారు. స్పందించిన అడిషనల్ కలెక్టర్ దసరా అడ్వాన్స్ చెల్లింపుపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు పాటుపడదాం


నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

పెద్దపల్లిరూరల్: భగత్‌సింగ్ ఆశయసాధనకు పాటుపడదామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. పెద్దపల్లిలో శనివారం భగత్‌సింగ్ జయంతిలో పాల్గొన్నారు.

ధర్మారం: మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నగర కార్యదర్శి ఆకుల వంశీ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలో ఈపీఎస్ ఎన్‌జీవోఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. తెలంగాణ మొట్టమొదటి హీరో టాలీవుడ్ తెలంగాణ తేజ పైడి రాజు జయంతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జూనియర్ కాలేజీలో భగత్ జయంతి నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

గోదావరిఖని: కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం పని చేస్తుందని ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్ అన్నారు. స్థానిక విఠల్‌నగర్‌లోని సింగరేణి కాంట్రాక్టు మహిళా కార్మికులను శనివారం ఆమె కలిసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చొరవతో రూ.5వేలు లాభాల వాటా మొదటిసారిగా అందుకుంటున్నారన్నారు. గతంలో ఏ సీఎం కూడా కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ప్రకటించడం సంతోషకరమన్నారు. మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ ఉన్నారు.

పాఠశాలలో మాక్ ఎలక్షన్స్



సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ ఎలక్షన్స్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు లీడర్ ఎన్నిక కోసం మాక్ ఎలక్షన్స్ నిర్వహించగా విద్యార్థులు ఓటు వేసి లీడర్లను ఎన్నుకున్నారు. ఎంఈవో రాజయ్య ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

సంక్షిప్త వార్తలు

• **గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మర గాలింపు**

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిలో 26న గల్లంతైన వ్యక్తి కోసం శనివారం గోదావరిఖని ఏసీపీ రమేశ్ ఆధ్వర్యంలో గోదావరిఖని టూటౌన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గోదావరిఖనికి చెందిన బాలరాజు అనే మేస్త్రి స్నేహితులతో కలిసి నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. కాగా టూటౌన్ పోలీసులు గజ ఈతగాళ్లతో ప్రత్యేకంగా తెప్పించిన స్పీడ్ బోటులతో ఫైర్ స్టేషన్ సిబ్బంది సాయంతో గల్లంతైన ప్రదేశం నుంచి సుందిళ్ల బ్యారేజీ వరకు వెతికించినా ఫలితం లేదు. నది పరివాహక ప్రాంత సమీపం పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చామని, ఏదైనా గుర్తుతెలియని మృతదేహం కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని టూటౌన్ సీఐ ఎస్.ప్రసాద్‌రావు కోరారు. ఏసీపీ ఎం.రమేశ్, టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, ఫరీద్ పాల్గొన్నారు.

• **శానిటేషన్ సిబ్బందికి వైద్యపరీక్షలు**

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంచాయతీ కార్మికులకు మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు.

• **సోలార్ బ్యాటరీ దొంగల అరెస్ట్**

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండాలో సోలార్ బ్యాటరీల చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్సై స్వామి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బామ్లానాయక్‌తండాలో ఎన్టీపీసీ సంస్థ గతంలో సీఎస్సార్ పథకంలో భాగంగా సోలార్ వీధిదీపాలు ఏర్పాటు చేసింది. అయితే 27న ఎన్టీపీసీకి చెందిన వారణాసి ఓనేష్, సిరిగిరి రమేశ్ రెండు బ్యాటరీలు ఎత్తుకెళ్తుండగా గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు గ్రామ మాజీ సర్పంచ్ బదావత్ రాజునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై స్వామి పేర్కొన్నారు.

• **సమ్మేళనం విజయవంతం చేయండి**

మంథని: గోదావరిఖనిలోని ఎన్టీపీసీ లక్ష్మీనరసింహా గార్డెన్‌లో ఆదివారం నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు నూకల శంకర్ కోరారు. శనివారం మంథనిలో జరిగిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

• **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని రంగంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ సత్యనారాయణ తెలిపారు. రంగంపల్లి, చీకురాయిరోడ్, భూంనగర్, టీచర్స్‌కాలనీ, కూనారం రోడ్డు, వ్యవసాయమార్కెట్ ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

• **గుడుంబా విక్రయదారుల బైండోవర్**

కాల్వశ్రీరాంపూర్: గుడుంబా విక్రయదారులను కాల్వశ్రీరాంపూర్ పోలీసులు శనివారం తహసీల్దార్ ఎండీ వకీల్ ఎదుట బైండోవర్ చేశారు. మండల కేంద్రానికి చెందిన ఐదుగురు మహిళలు అక్రమంగా గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై వెంకటేశ్ పేర్కొన్నారు.

• **ఫ్లెక్సీ చింపిన వ్యక్తులపై ఫిర్యాదు**

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియం ఎదుట ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌కు సంబంధించిన ఫ్లెక్సీ చింపిన వ్యక్తులపై కాలనీ కాంగ్రెస్ నాయకులు శనివారం గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేవారు. కాలనీ అబ్దుల్‌కలాం క్రీడా మైదానం ఎదుట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చింపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని టూటౌన్ సీఐ ప్రసాద్‌రావుకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

• **విగ్రహాలకు స్థలం కేటాయించాలి**

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పాత బస్టాండ్, వ్యవసాయ కార్యాలయం వద్ద చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న విగ్రహాలు నెలకొల్పడానికి స్థలాలు కేటాయించాలని అఖిలపక్షం నాయకులు శనివారం ఎంపీవో భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు.

• **భూలక్ష్మి విగ్రహం తొలగింపు..**

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలో భూలక్ష్మి విగ్రహాన్ని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. దీంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. భూలక్ష్మి విగ్రహాన్ని తొలగించడాన్ని గుర్తించిన మాజీ సర్పంచ్ బొల్లపెల్లి శంకర్‌గౌడ్ గ్రామస్తులకు తెలిపారు. అక్కడకు వచ్చిన గ్రామస్తులు కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఎస్సై, గ్రామస్తులు చుట్టూ గాలించగా చెట్లపొదల్లో భూలక్ష్మి విగ్రహం గుర్తించారు. పంబాల పూజారులతో తీసుకొచ్చి అదే ప్రదేశంలో ప్రతిష్ఠించారు.

• **మరుగుదొడ్లు శుభ్రం**

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవాలో భాగంగా శనివారం పారిశుధ్య అధికారులు, సిబ్బంది కలిసి లక్ష్మీనగర్‌లోని ఐడీఎస్ఎంటీ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న మరుగుదొడ్లు, పరిసరాలు శుభ్రం చేశారు.

• **మతోన్మాదానికి వ్యతిరేకంగా సాంస్కృతిక ప్రదర్శనలు**

గోదావరిఖని: మతోన్మాదానికి వ్యతిరేకంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఇఫ్టా నాయకులు తెలిపారు. ఒడిశాలోని కటక్‌లో శనివారం జరిగిన ఇఫ్టా జాతీయ సమితి సమావేశాల్లో తెలంగాణ ప్రజా నాట్యమండలి నాయకులు పాల్గొన్నారు. 28, 29 తేదీల్లో అఖిలభారత ప్రజానాట్యమండలి ఇఫ్టా సమావేశాలు జరుగుతున్నాయి.

• **ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం**

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. మండలవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న 38 మంది పారిశుధ్య కార్మికులతో గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టారు.

• **సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**

పెద్దపల్లిరూరల్: కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 30న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ కోరారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.

• **చలో కలెక్టరేట్‌కు తరలిరావాలి**

సుల్తానాబాద్: చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య కోరారు. పట్టణంలోని పూసాల రైస్‌మిల్ అసోసియేషన్ వద్ద శనివారం కరపత్రాలు విడుదల చేశారు. 30న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాల్లో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి పెద్దబొంకూర్ మీదుగా కొత్తపల్లి, కొలనూర్ వెళ్లే దారిలో దస్తగిరిపల్లె వద్ద వారధిలా ఉన్న కల్వర్టు కష్టాలు ఎప్పుడు తీరతాయో అంటూ రోజులు గడుపుతున్నారు పల్లె ప్రజలు. నిత్యం జిల్లా కేంద్రానికి రాకపోకలతో బిజీగా ఉంటున్నా పట్టించుకొనే వారు కరువయ్యారని వాపోతున్నారు. వర్షాలకు వరదలు వస్తే రాకపోకలు బంద్ అయి తిప్పలు తప్పడం లేదని, ఇప్పుడు గుంతలు పడి అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మరమ్మతు చేయాలని కోరుతున్నారు. – సాక్షి ఫోటోగ్రాఫర్, పెద్దపల్లి

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

అన్ని విభాగాలు శుభ్రంగా ఉంచుకోవాలి


తనిఖీ చేస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ ఆదేశించారు. జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాలను శనివారం ఆయన తనిఖీ చేసి పలు సూచనలు సలహాలు చేశారు. రికార్డులను సరిగా నిర్వహించాలని, పాత రికార్డులను స్కానింగ్ చేసి డిజిటలైజ్ చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్ల ఆఫీసుల్లో శుభ్రత పాటించాలని సూచించారు. ర. జీఎం వెంట పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఏజీఎం క్వాలిటీ నాగేశ్వర్‌రావు, సర్వే అధికారి ప్రభాకర్, వర్క్‌షాప్ డీజీఎం జితేందర్‌సింగ్, ఫైనాన్స్ డీజీఎం ధనలక్ష్మిబాయి పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో సాయిలతకు గోల్డ్‌మెడల్


వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సాయిలత

గోదావరిఖని: ఒడిశాలోని సంబల్‌పూర్ మహానంది కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ ఐబీ వ్యాలీ ఏరియాలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆర్జీ–1 ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న సీహెచ్ సాయిలత స్వర్ణ పతకం సాధించింది. కోల్ ఇండియా స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు సంస్థలు పాల్గొన్నాయి. 84 కేజీల విభాగంలో సాయిలత ప్రతిభ కనబర్చి స్వర్ణ పతకం సాధించింది. సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఫిట్టర్‌గా పనిచేస్తున్న జి.రాజయ్య 84 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. వీరిని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, పర్సనల్ మేనేజరల్ లలిత్‌కుమార్ అభినందించారు.

క్వాలిటీ జీఎంకు సన్మానం


సన్మానిస్తున్న అధికారులు

గోదావరిఖని: రామగుండం రీజియన్ క్వాలిటీ జీఎం కేవీరావు ఈనెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్నారు. శనివారం జీడీకే–5 ఓసీపీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, మేనేజర్ అనిల్‌గబాలే, సీఎంవోఏఐ సింగరేణి వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులందరికీ లాభాల వాటా చెల్లించాలి


ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

గోదావరిఖని: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ లాభాల వాటా చెల్లించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్నిరకాల కాంట్రాక్టు కార్మికులందరికీ లాభాల్లో వాటా ప్రకటించాలన్నారు. అనంతరం పర్సనల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎ.వెంకన్న, రాజేందర్, నరేశ్, ఎడ్ల రవికుమార్, పి.వెంకటి, ఎస్.రాజేందర్, కిష్టయ్య, దేవయ్య, రమేశ్, వెంకటస్వామి, విజయలక్ష్మి, నాగమ్మ, భాగ్యలక్ష్మి, భాగ్యమ్మ, కృష్ణవేణి, పి.లక్ష్మి, జనగామ రాజన్న, కాంపల్లి మల్లేశం పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

జ్యోతినగర్: అసంఘటిత రంగ కార్మికులకు యాజమాన్యాలు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్‌లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 30న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రామాచారి, రాఘవరెడ్డి, యాకూబ్, రాజ్‌కుమార్, రవీందర్, షమీం, చంద్రమౌళి, మల్లేశ్, వెంకన్న, భాస్కర్, శ్రీనివాస్, మహేందర్, రాజయ్య, కనకయ్య, విజయ్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 30న చేపట్టనున్న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ పిలుపునిచ్చారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ బంగ్లాస్ ఏరియా జోన్–1 కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి శనివారం చలో హైదరాబాద్ మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బాబు, రమేశ్, దుర్గేష్, లింగయ్య, నగేష్, మనమ్మ, రాజయ్య, శంకరమ్మ, సుభద్ర, రాజబాబు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని నియంత్రించుకోవాలి

పెద్దపల్లిరూరల్: మానసిక ఒత్తిడిని నియంత్రించుకోవడం, వ్యాయామం, వాకింగ్ చేయడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచి ఆహార అలవాట్లు పాటించడంతో పాటు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలన్నారు. ఆఫీసు సిబ్బందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజమౌళి, సుధాకర్‌రెడ్డి, శ్రీరాములు, అభినయ్, రాజేందర్, మధుసూదన్ ఉన్నారు.

కుట్టుమిషన్ అందజేత

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన బండి తిరుమల అనే నిరుపేద మహిళకు శనివారం విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకుడు అల్లం వినోద్‌రెడ్డి కుట్టుమిషన్ అందించారు. మెహరాజ్, అమ్మద్, సమ్మక్క, పద్మ, లత, లక్ష్మి ఉన్నారు.